విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 93 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2024 | వెల : రూ 10/-

# వరద బాధితుల సహాయార్థం పోలీసు శాఖ



చల్లా నరసింహా రెడ్డి గారు

ఛైర్మన్ : అర్బన్ ఫైనాన్సియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు




వరద బాధితుల సహాయార్థం పోలీసు శాఖ

వరద బాధితుల సహాయార్థం పోలీసు శాఖ ఒక రోజు వేతనం 11,06,83,571 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందజేశారు. పోలీస్ అకాడమీలో జరిగిన ఎస్ఐలు, ఏఎస్ఐల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో ఈ మొత్తానికి సంబంధించి చెక్కును హోం సెక్రెటరీ రవి గుప్తా గారు, డీజీపీ జితేందర్ గారు, ఇంటెలిజెన్స్ చీఫ్ బి. శివధర్ రెడ్డి గారు, పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అందించారు. వరద బాధితులను ఆదుకోవడానికి మంచి ఆశయంతో ముందుకొచ్చి సహాయాన్ని అందించిన పోలీసు శాఖకు ఈ సందర్భంగా సీఎం గారు అభినందనలు తెలియజేశారు.



తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి
Retrd.JUDGE
రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి

విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 93 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2024 | వెల : రూ 10/-

# కేసీఆర్ అవినీతిపై కాంగ్రెస్ మౌనం



## బీజేపీ అధికారంలో ఉంటే అంకుశం దింపేది

### కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

**రంగారెడ్డి,**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవినీతి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉదాసీనంగా ఉంటోందని సిఎం రేవంత్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేయడం సీఎం రేవంత్ రెడ్డికి సాధ్యం కావడం లేదన్నారు. కేసీఆర్ ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడుకుని వచ్చారన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే కేసీఆర్ అంతు చూసేటోళ్లమని అన్నారు. అంకుశం సినిమాలో రాంరెడ్డికి పట్టిన గతే కేసీఆర్ కుటుంబానికి

-మిగతా 2 లో



# నేరస్థులకు పోలీసులంటే వణుకు పుట్టాలి

ఈ ఏడాదిలోగా మరో 35వేల ఉద్యోగాల భర్తీ

- పటిష్టంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్
- పోలీసింగ్‌తో పాటు.. అవినీతి భరతం పట్టాల్సిందే
- మూసీ ఆక్రమణలు సమూలంగా తొలగిస్తాం
- పేదలకు మరోచోట డబుల్ ఇళ్లు ఇస్తాం
- చెరువుల ఆక్రమణదారులను జైలుకు పంపిస్తాం
- హైడ్రాపై విమర్శలను సహించేది లేదు
- ఎస్సైల పాసింగ్ అవుడ్ పరేడ్‌లో సిఎం రేవంత్ ఉద్ఘాటన

**హైదరాబాద్** ప్రభుత్వ ఉద్యోగాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది పూర్తి అయ్యేలోపు మరో 35 వేల ఉద్యోగాలు ఇవ్వాలని ప్రజాపాలన ప్రభుత్వం

-మిగతా 2 లో



# వరదలతో రాష్ట్రంలో అపార నష్టం

- ప్రభుత్వం అప్రమత్తతో నష్ట నివారణ
- వేగంగా తీసుకున్న చర్యలతో తగ్గిన ప్రాణనష్టం
- కేంద్రబృందానికి వివరించిన సిఎస్ శాంతికుమారి
- సచివాలయంలో ఫోటో ప్రదర్శన తిలకించిన కేంద్రబృందం

**హైదరాబాద్**

ఇటీవలి వరదలకు తెలంగాణలోని పలు ప్రభావిత ప్రాంతాలలో సంభవించిన వరద నష్టాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కేంద్ర బృందానికి నివేదించారు. కల్నల్ కెపి సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల కేంద్ర బృందం బుధవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో

-మిగతా 2 లో



# హిమాచల్‌లో గంజాయి సాగు నిర్ణయం

- ఇంతకన్నా సిగ్గుచేటు మరోకటి ఉండదు
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కేటీఆర్

**హైదరాబాద్,**

హిమాచల్ ప్రదేశ్‌లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ.. గ్యారంటీలు అంటూ ప్రజలపై పథకాల వర్షం కురిపించింది. తీరా ఎన్నికల్లో గెలిచాక.. ఆర్థిక నష్టాల కారణంగా హామీలను తీర్చడం భారంగా మారింది.. దీంతో హిమాచల్ లోని కాంగ్రెస్ సర్కార్ గంజాయి సాగుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. గంజాయి సాగు ద్వారా ఏడాదికి రూ.2000 కోట్లు సమకూరుతాయని అంచనా వేసింది.. హిమాచల్ ప్రదేశ్‌లో గంజాయి సాగు చేయాలన్న నిర్ణయంపై శాసనసభలో చర్చ

-మిగతా 2 లో



# 262 అక్రమ నిర్మాణాలు నేలమట్టం

- 23 ప్రాంతాల్లో కూల్చివేతలతో 111.72 ఎకరాల భూమి స్వాధీనం
- ప్రభుత్వానికి నివేదించిన హైడ్రా

**హైదరాబాద్,** అన్యక్రాంతమైన ప్రభుత్వ భూములను, చెరువులను పరిరక్షించేందుకు రంగంలోకి దిగిన హైడ్రా.. ఆక్రమణదారుల నుంచి ఇప్పటి వరకు వంద ఎకరాలకుపైగా స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు

-మిగతా 2 లో



# తెలుగు రాష్ట్రాల్లో వరదనష్టంపై నివేదిక

### నివేదికను అమిత్‌షాకు అందించిన శివరాజ్

**న్యూఢిల్లీ,** తెలుగు రాష్ట్రాల్లో జరిగిన వరద నష్టాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్

-మిగతా 2 లో



# మార్చికల్లా 4వేల మెగావాట్ల ఉత్పత్తి

- భూ నిర్వాసితులకు తక్షణ పరిహారం
- ప్లాంట్ వరకు నాలుగులేన్ల రహదారి నిర్మాణం
- యాదాద్రి పవర్ ప్లాంట్ పనులపై మంత్రుల సమీక్ష



**నల్లగొండ,**

యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రాజెక్టు కోసం భూమి కోల్పోయిన వారిని మనం గౌరవించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మహోన్నత ఆశయం కోసం వారు భూమిని త్యాగం చేశారు. ప్రాజెక్టు ప్రారంభమయ్యేలా అర్హులైన వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. దామరచర్లలోని యాదాద్రి పవర్‌ప్లాంట్ ఆయల్ సింకరైజేషన్ పరిశీలించిన అనంతరం సమీక్ష సమావేశం

-మిగతా 2 లో




# 17న తెలంగాణ విమోచన దినోత్సవం

- ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహణ
- ప్రకటన విడుదల చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తామని ప్రకటన చేసింది. నిజాం రాజు కబంధ హస్తాల నుంచి తెలంగాణ రాష్ట్రానికి 1948 సెప్టెంబర్ 17వ తేదీన విమోచనం కలిగింది. ఆ రోజు నుంచి తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించేవారు. ఒక్కో ప్రభుత్వ హయాంలో ఒక్కో పేరుతో నిర్వహించేవారు. విలీనం అని

-మిగతా 2 లో

# నేరస్థులకు పోలీసులంటే వణుకు పుట్టాలి

(మొదటి తరువాయి)

నిర్ణయం తీసుకుందని ప్రకటించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండు నెలల్లోనే 30వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేశామని గుర్తుచేశారు. బుధవారం తెలంగాణ అకాడమిలో ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్‌కు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ... శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్‌ఐలకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.. ఈ సన్నివేశం మీతో పాటు నాకు కూడా మధుర జ్ఞాపకం అని అన్నారు.

హైడ్రా పనితీరు భవిష్యత్ కార్యచరణపై ముఖ్యమంత్రి సంచలన కామెంట్స్ చేశారు. ఆక్రమణదారులను అవసరమైతే జైలుకు పంపించేందుకు కూడా వెనుకాడబోమన్నారు. ముందుగానే మేల్కొంటే మాత్రం మంచిదని సూచించారు. హైదరాబాద్‌లో జరిగిన పోలీస్ అకాడమిలో పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి హైడ్రాపై కొందరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల వల్లే వరదలు వస్తున్నాయని తెలిపారు. వరదలతో పేదల జీవితాలు అతలాకుతలం అవుతున్నాయని అందుకే ప్రక్షాళన చేపట్టినట్లు తెలిపారు. చెరబట్టిన వారి నుంచి హైడ్రాతో చెరువులను విడిపిస్తున్నామన్నారు. అవసరమైతే ఆక్రమణదారులను జైలుకు పంపేందుకూ వెనకాడబోమన్నారు. ఆక్రమించుకున్న చెరువులను స్వచ్ఛందంగా వదులుకోవాలని ఆక్రమణదారులకు ఆఫర్ ఇచ్చారు. లేకపోతే చెరువులలోని అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసి తీరుతామని హెచ్చరించారు. నాలాల ఆక్రమణలను నిరభ్యంతరంగా కూల్చేస్తామన్న రేవంత్... ఆక్రమణలు తొలగించి మూసీని ప్రక్షాళన చేస్తామన్నారు. మూసీ నాలాల్లో ఉన్న

శాశ్వత నివాసదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. నివాసితులైన 11వేల మందిలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందని భరోసా కల్పించారు. ఎప్టీఎల్, బఫర్



జోన్ పరిధిలో నిర్మాణాలను రెగ్యులరైజ్ చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇకపోతే తెలంగాణ సాధించుకున్న తరువాత విద్యార్థుల్లో, ఉద్యమకారుల్లో , ప్రజల్లో ఎంతో అసంతృప్తిగా ఉందని.. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు తరువాత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను కొత్తగా నియమించి ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామన్నారు. తెలంగాణలో అవలక్షణాలతో డ్రగ్స్ బానిసలయ్యారన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. పోలీస్ ఉంటే ఉద్యోగం కాదు.. ఇది ఎమోషన్ , బాగోద్వేగం.. డ్రగ్స్ , గంజాయి, సైబర్ క్రైమ్‌పై మీరు బలంగా పని చేస్తారని మీ పై పూర్తి విశ్వాసం ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణాలో పెట్టుబడులు తీసుకురావడంతో పాటు ప్రజల కుల వృత్తులను ఆదుకుంటూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. దేశ చరిత్రలోనే 18 వేల కోట్లు రూపాయలు కడుపు కట్టుకొని రైతుల అకౌంట్లలో జమ చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, రుణమాఫీతో రైతన్నల కళ్లల్లో ఆనందం చూస్తున్నామన్నారు. పేదల పట్ల ప్రభుత్వం మానవతా ధోరణితో వ్యవహరిస్తుందని, 11 వేల మంది బాధితులకు రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ పోలీస్ అకాడేమి నుండి ఈరోజు 547 సబ్ ఇన్స్‌పెక్టర్లు పాసింగ్ అవుట్ పరేడ్ నిర్వహించారు. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న వారిలో 145 మంది మహిళా ఎస్‌ఐలు, 402 మంది పురుషులు ఉన్నారు. 547 లో 401 మంది సివిల్ ఎస్‌ఐలు ఉన్నారు. అలాగే 547లో 472 మంది గ్రాడ్యూట్స్, 75 మంది పోస్ట్ గ్రాడ్యూఎట్స్ ఉన్నారు. వీరిలో 248 మంది ఎస్‌ఐలకు బీ టెక్ బ్యాక్ గ్రౌండ్ ఉంది. పరేడ్ కమాండర్‌గా మహిళా ఎస్‌ఐ పల్లి బాగ్యశ్రీ వ్యవహరించారు. ట్రైనింగ్ పూర్తిచేసుకున్న వారిలో అత్యధికంగా 26 నుంచి ముప్పై వయసు గల అభ్యర్థులు ఉన్నారు. 283 మంది 26 నుంచి 30 సంవత్సరాల వయసు కలవారు శిక్షణ పొందారు. అలాగే 182 మంది 25 ఏళ్ళ లోపు వయసున్నవారు సబ్ ఇన్స్‌పెక్టర్లుగా శిక్షణ పొందారు. లా అండ అర్డర్ పరిరక్షణలో పోలీసులదే కీలక పాత్ర అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పోలీసులపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉందని, పోలీస్ స్కూల్ ఏర్పాటుకు 50 ఎకరాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. డ్రగ్స్ గంజాయిపై పోలీసు సిబ్బంది ఉక్కుపాదం మోపుతున్నామన్నారని ప్రశంసించారు. ప్రజల అవసరాలు తీర్చేవిధంగా కాంగ్రెస్ ప్రజాపాలన చేస్తోందని స్పష్టం చేశారు. గత సర్కార్ హయాంలో టిఎస్ పిఎస్ సిలో లీకేజీలు జరిగాయని, నిరుద్యోగల అసంతృప్తితోనే ప్రజాపాలన వచ్చిందని రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఉద్యోగాల భర్తీ కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రేవంత్ వివరించారు. టిఎస్ సిపిఎస్ పై నిరుద్యోగులకు ఎలాంటి అనుమానాలు లేవని, గతంలో ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసే పరిస్థితి వచ్చిందని, ప్రస్తుత ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు వరసగా ఇస్తున్నామని వివరించారు. ఇదే వేదికపై నుంచి పోలీసులకు వరాలు ప్రకటించారు. పోలీసుల పిల్లల కోసం రెండు రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించ బోతున్నట్టు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఒకటి వరంగల్‌లో రెండోది నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో 50 ఎకరాల్లో పోలీసుల పిల్లల కోసం రెసిడెన్షియల్ పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే రెండేళ్లలో హైదరాబాద్‌లో పోలీస్ స్కూల్ ప్రవేశాలు మొదలు పెట్టేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. పోలీసు ఉద్యోగమనేది బాధ్యతమాత్రమే కాదని... భావోద్వేగమని అన్నారు. తెలంగాణను పునర్నిర్మించి, భవిష్యత్ తరాలకు బాటలు వేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు రేవంత్.

# 262 అక్రమ నిర్మాణాలు నేలమట్టం

(మొదటి తరువాయి)

వెల్లడించింది. జీహెచ్ఎంసీ పరిధిలో మొత్తం 23 ప్రాంతాల్లో 262 అక్రమ నిర్మాణాలను కూల్చివేసి 111.72 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్లు ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. హైడ్రా గత రెండు నెలలుగా చెరువులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. నిబంధన లకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను ఎక్కడా ఉపేక్షించకుండా నేలమట్టం చేస్తోంది. రామ్‌నగర్ మణెమ్మ గల్లీలో 3, గగన్ పహాడ్ అప్పా చెరువులో 14, అమీన్‌పూర్ పెద్ద చెరువు పరిధిలో 24, మాదాపూర్ సున్నం చెరువులో 42, దుండిగల్ కత్వా చెరువు పరిధిలో 13 అక్రమ నిర్మాణాలను తొలగించినట్లు హైడ్రా వెల్లడించింది. అత్యధికంగా అమీన్‌పూర్‌లో 51 ఎకరాలు, మాదాపూర్ సున్నం చెరువు పరిధిలో 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది. హైడ్రాకు ఐపీఎస్ అధికారి రంగనాథ్ కమిషనర్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. దీనికి ప్రత్యేక పోలీసు సిబ్బందిని కేటాయిస్తూ డీజీపీ కార్యాలయం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. 15 మంది సీఐ స్థాయి, 8 మంది ఎస్‌ఐ స్థాయి పోలీసు అధికారులు ఆక్రమణల కూల్చివేత కోసం పనిచేయనున్నారు. దీంతో హైడ్రా చర్యలు వేగవంతం కానున్నాయి.

# మార్చికల్లా 4వేల మెగావాట్ల ఉత్పత్తి

(మొదటి తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భూ నిర్వాసితులకు పరిహారం సత్వరమే చెల్లించాలని అధికారులను ఆదేశించారు.

2025 మార్చి కల్లా యాదాద్రిలో 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడమే టార్గెట్‌గా పెట్టుకోవాలన్నారు. కూలీలను పెద్ద ఎత్తున తీసుకోవాలని సూచించారు. పవర్ ప్లాంట్ నుంచి దామరచర్ల వరకు బొగ్గు రవాణా ఇతర అవసరాలకు నాలుగు లైన్ల ప్రత్యేక రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తదితరులు ఉన్నారు. దామచర్ల యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ పనులపై జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగంతో డిప్యూటీ సీఎం, మంత్రులు బుధవారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి రివ్యూ మీటింగ్ నల్గొండ జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు పవర్ ప్లాంట్ ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు. వచ్చే మార్చి లోపు పవర్ ప్లాంట్ నుంచి 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులకు మంత్రులు ఆదేశించారు.

మహోన్నత ఆశయం కోసం భూమిని త్యాగం చేసి.. ప్రాజెక్టు కోసం భూమి కోల్పోయిన వారిని గౌరవించాలని.. భూ నిర్వాసితులకు పరిహారం సత్వరమే చెల్లించాలని డిప్యూటీ సీఎం భట్టి సూచించారు. ప్రాజెక్టు ప్రారంభమయ్యే లోగా అర్హులైన వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. కూలీలను పెంచి, పవర్ ప్లాంట్ నుంచి దామరచర్ల వరకు బొగ్గు రవాణా, ఇతర అవసరాలకు 4 లైన్ల ప్రత్యేక రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మంత్రులు చెప్పారు.

# 17న తెలంగాణ విమోచన దినోత్సవం

(మొదటి తరువాయి)

ఒకరు, విమోచనం ఇంకొకరు.. విద్రోహ దినం అని రకరకాల పేర్లతో పిలిచే వారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమైక్యత దినోత్సవంగా నిర్వహించింది. ప్రజా పాలన దినోత్సవంగా 17వ తేదీన నిర్వహిస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటన చేసింది. ఆ రోజున మంత్రులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. 32 జిల్లాల్లో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే నేతల పేర్లను విడుదల చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థల ఆఫీసులు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేయాలి. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. తెలంగాణ రాష్ట్రంలో 1945లో రైతుల తిరుగుబాటు ప్రక్రియ మొదలైంది. వెట్టి చాకిరీ, భగీలా, లెవీ విధానం, జాగీర్దార్లపై తిరుగుబాటు ప్రారంభమైంది. 1947లో భారత దేశానికి స్వాతంత్యం వచ్చింది. తెలంగాణ మాత్రం నిజాం పాలనలో మగ్గుతోంది. బ్రిటిష్ ఇండియాలో ఉన్న భూభాగాన్ని మాత్రమే బ్రిటిష్ వారు అప్పగించారు. సంస్థానాలు దేశంలో కలవాలా లేదా అనే నిర్ణయాన్ని వాటికే వదిలేశారు. దాంతో నిజాం రాజు భారతదేశంలో కలిసేందుకు అంగీకరించలేదు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చొరవతో నిజాం రాజు తొకముడిచారు. 1948 సెప్టెంబర్ 17వ తేదీన నిజాం రాజు కబంధ హస్తాల తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కలిగింది. ఆ రోజు నుంచి తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించేవారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తామని ప్రకటన చేసింది.

## కేసీఆర్ అవినీతిపై కాంగ్రెస్ మౌనం

(మొదటి తరువాయి)

పట్టేదన్నారు. కేసీఆరే దశమ గ్రహం... నవగ్రహాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వరదలతో జనం అల్లాడుతుంటే కేసీఆర్ ఎందుకు బయటకు రావడం లేదని ప్రశ్నించారు. ప్రజలు కేసీఆర్‌కు 'నో ఎంట్రీ బోర్డు' పెట్టేశారని... ఇగ రీ ఎంట్రీ కలే అంటూ విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారంటీలపై డైవర్ట్ చేసేందుకే హైడ్రా పేరుతో 'హైడ్రామా' లాడుతున్నరని మండిపడ్డారు. దేశ ప్రజలారా... కాంగ్రెస్ ముక్త్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగండని అంటూ పిలుపునిచ్చారు. అత్యధిక సభ్యత్వం నమోదు చేసిన డివిజన్ కార్యకర్తలను తాను సన్మానిస్తానని... ఈసారి జీహెచ్ఎంసీ మేయర్ బీజేపీదే అంటూ ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కలిసి పోటీ చేయడం తథ్యమన్నారు. లౌకికవాదులారా.... జైనూర్ ఘటనపై నోరెందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. హిందూ పండుగలపై ఆంక్షలు పెడుతుంటే ఎందుకు స్పందించరని అడిగారు. జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించని వాళ్లు తన దృష్టిలో భారతీయులే కాదన్నారు. అలాగే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కూడా కేంద్రమంత్రి విరుచుకుపడ్డారు. రాహుల్.... క్విట్ ఇండియా అంటూ వ్యాఖ్యలు చేశారు. విదేశాలకు వెళ్లి భారత ఎన్నికల వ్యవస్థను విమర్శిస్తావా? అంటూ మండిపడ్డారు. రిజర్వేషన్లపై నోటికొచ్చినట్లు మాట్లాడతావా అంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరదలతో రాష్ట్రంలో అపార నష్టం

(మొదటి తరువాయి)

చర్చలు జరిపింది. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా సంభవించిన అపారమైన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం రాష్ట్ర పర్యటనకు వచ్చింది. అతి తక్కువ సమయంలో వాతావరణ శాఖ అందించిన హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవడం వలన ప్రాణనష్టం తగ్గించగలిగామని సిఎస్ తెలియజేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు క్రమం తప్పకుండా పరిస్థితిని సమీక్షించి, వరద, పునరావాస, సహాయక చర్యలను పర్యవేక్షించారని సి.ఎస్ కేంద్ర బృందానికి తెలియ జేశారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ఉపముఖ్యమంత్రితో పాటు మరో ఇద్దరు రాష్ట్ర మంత్రులు హుటాహుటిన ఖమ్మం చేరుకొని సహాయక కార్యక్రమాలను వేగవంతం చేశారని, ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగానికి వరద సహాయం, పునరావాస కార్యక్రమాలకు సంబంధించి నిధులు వెంటనే విడుదల చేశామని సి.ఎస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను అందించడానికి వీలుగా మార్గదర్శకాలను ఉదారంగా రూపొందించాలని సి.ఎస్ కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఎన్‌డిఆర్ఎఫ్‌తో సమానంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సి.ఎస్ తెలియజేశారు. ప్రత్యేక బృందాలకు శిక్షణ, ఇతర లాజిస్టిక్స్ ఏర్పాట్లలో ఔఆఓం మద్దతు కావాలని సి.ఎస్ కేంద్ర బృందాన్ని కోరారు.

## హిమాచల్‌లో గంజాయి సాగు నిర్ణయం

(మొదటి తరువాయి)

నిర్వహించింది. కమిటీ నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవ ఆమోదం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిర్ణయంపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేస్తూ ట్వీట్ చేశారు. హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం నియంత్రిత పద్ధతిలో గంజాయిసాగు చేయాలని నిర్ణయించడాన్ని తప్పుబట్టారు. గ్యారెంటీలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలతో గంజాయి సాగు చేయించేందుకు సిద్ధపడటం సరికాదన్నారు. ఇంతకన్నా సిగ్గుమాలిన చర్య ఇంకోటి ఉండదని దుయ్యబట్టారు. గ్యారంటీలు అమలు చేయలేక గంజాయి సాగు చేయమంటారా?.. ఇది మీ పార్టీ జాతీయ విధానమా అంటూ ట్విటర్ వేదికగా కేటీఆర్.. రాహుల్ గాంధీని ప్రశ్నించారు. ముందుగా.. గంజాయి సాగు చేయాలని నిర్ణయించిన తర్వాత.. రెవెన్యూ శాఖ మంత్రి జగత్ సింగ్ నేగి నేతృత్వంలో శాస్త్రవేత్తలు, ఉద్యానవన నిపుణులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పీకర్ ఒక కమిటీని ఏర్పాటు చేశారు. తాజాగా, కమిటీ నివేదిక శాసనసభలో ప్రవేశపెట్టగా ఏకగ్రీవ ఆమోదం పొందింది. దీనికి ప్రతిపక్ష బీజేపీ సభ్యులు కూడా మద్దతు ఇవ్వడం విశేషం.. అయితే, ఇదే విషయాన్నిఃఖా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తప్పుబట్టారు. ఇదేనా మీ పార్టీ జాతీయ విధానమా అంటూ ట్విటర్ వేదికగా రాహుల్ గాంధీని ప్రశ్నించారు కేటీఆర్..

## తెలుగు రాష్ట్రాల్లో వరదనష్టంపై నివేదిక

(మొదటి తరువాయి)

సింగ్ చౌహాన్ వివరించారు. బుధవారం న్యూఢిల్లీలో వరద నష్టానికి సంబంధించిన ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షాకు వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అందజేశారు. ఈ విషయాన్ని మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ఎడ తెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో తెలుగు రాష్ట్రాల్లో వరద నీరు పోటెత్తింది. దీంతో తెలంగాణలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి కృష్ణా జిల్లా అతలాకుతలమయ్యాయి. దీంతో ఆ యా జిల్లాలోని పలు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. పదుల సంఖ్యలో మరణాలు సంభవించాయి. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. దాంతో వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు. నేపథ్యంలో ఆ యా రాష్ట్రాల్లోని ఆ యా జిల్లాల్లో ఇటీవల కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్వయంగా పర్యటించారు. ముంపు ప్రాంతాల్లో సైతం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులతో కేంద్ర మంతి చౌహాన్ భేటీ అయ్యారు. వరద నష్టంపై ఉన్నతాధికారులు కేంద్ర మంత్రికి నివేదిక అందజేశారు. రోవైపు తెలుగు రాష్టాల్లో వరద సాయం కింద రూ. 3,300 కోట్ల తక్షణ సాయన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ సాయాన్ని వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపింది. ఇంకోవైపు ఈ వరద విపత్తుపై తెలుగు రాష్టాల్లోని వివిధ ఉద్యోగ సంఘాలు సైతం స్పందించాయి. టాలీవుడ్ పరిశ్రమకు చెందిన పలువురు నటీనటులు సైతం భారీగా ఆర్థిక సాయాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే.

# ఘనంగా జరుగుతున్న

## వినాయక నవరాత్రులు



ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్



వినాయక నవరాత్రులు మోతి మార్కెట్ ఇస్సామీయా బజార్ చ మహారాజా స్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఫ్యాన్స్ ఇందులో భాగంగా నిత్య కార్యక్రమాలతోపాటు ఈ రోజు దంపతుల చేతుల మీదుగా కాలనీవాసులు తమ వంతుగా స్పెషల్గా ప్రతిరోజు అన్న ప్రసాదములు భజనలు భక్తి పాటలు చాలామంది భక్తులతో ఆహ్లాదకరంగా అంగరంగ వైభవంగా కార్యక్రమాలు జరిగినవి వినాయకుని పూజ లోని తీర్థప్రసాదాలు తీసుకుని పంతులు గారు కృష్ణకుమార్ పాండే ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు రిటైర్డ్ మెజిస్ట్రేట్ తరిగొప్పుల మహేందర్ గారు హైకోర్టు అడ్వకేట్ తరిగొప్పుల అమర్ గారు జె విశాల్ రాజ్ రవి రాజ్ బ్రదర్స్ మనీష్ చింటూ సునీల్ ఈరే కార్ మొహమ్మద్ జాహిద్ సంజయ్ రాజ్ శ్లోకరాజ్ సచిన్ రాజ్ పవన్ రాజ్ శేషు గుండప్ప నీలిమ శృతి రేష్మ లక్ష్మి సిమ్మి మనోహర్ అక్షయ్ లక్స్ ప్రతీక్ నైతిక విరాజ్ వినాయకుని కృపకు పాత్రులు అయ్యారు కాలనీవాసులు భక్తులు పిల్లలు పెద్దలు మహిళా మణులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమమును దిగ్విజయం గా జరిపినారు

# పోలీసుల ఒక్కరోజు జీతాన్ని విరాళంగా ప్రకటించిన డీజీపీ!

ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్

తెలంగాణ పోలీస్ అకాడమీలో పాసింగ్ అవుట్ పెరేడ్ నిర్వహిం చారు. పాసింగ్ అవుట్ పరేడ్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణలో వరద బాధితుల సహాయార్థం పోలీసులు ఒక్కరోజు జీతాన్ని విరాళంగా అందజేశారు.మొత్తం రూ"11.06కోట్లు ఇచ్చారు. దీనికి సంబంధించి చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి, డిజిపీ జితేందర్, అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడు తూ....ఆక్రమణలను విడిచిపెట్టి వెళ్లాలని, లేదంటే నిర్దాక్షిణ్యంగా కూల్చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు.చెరువులను చెరపడితే చేరసాలే అన్నారు. ఎఫ్టీఎల్, నాలా, బఫర్ జోన్ రెగ్యులరైజ్ స్కీం లేదన్నా రు. ఆదేశాలను అమలు చేయాల్సిన బాధ్యత పోలీసులదేనన్నారు. సైనిక స్కూల్ తరహాలో పోలీసు లకు 50ఎకరాల్లో పోలీసు రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రక్షాళన చెయ్యడానికే కొత్తకోటకు విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ అప్పగించామ న్నారు. పోలీసులంటే సమాజంలో చేతులెత్తి నమస్కరించాలన్నారు. మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత నాదేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కని పెంచిన తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేలా యువత సక్రమమైన దారిలో నడవాలన్ని ఆకాంక్షించారు. ఉద్యోగాల కల్పనకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, అక్రమాలకు తావు లేకుండా ఆ సంస్థను ఇప్పటికే పూర్తిగా ప్రక్షాళన చేశామని తెలిపారు. ఈ




ఏడాదిలోనే మరో 35 వేల ఉద్యోగల భర్తీ చేస్తా మన అన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెలవేర లేదని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ పనితీరుపై యువ కులకు ఎలాంటి అనుమా నాలు అక్కర్లేదని అన్నారు. కొందరు చెడు వ్యసనాలకు అలవాటు పడి డ్రగ్స్‌ను విచ్చలవిడిగా సరఫరా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కొత్తగా చేరిన వారు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా డ్రగ్స్, గంజాయి వ్యసనాలకు స్థానం ఉండకుండా చేయాలన్నారు. ఇప్పటికే 22 లక్షల మంది రైతులకు రుణ మాఫీ చేశామని గుర్తు చేశారు.

**-పోలీసుల ఒకరోజు జీవితాన్ని విరాళంగా ప్రకటించిన డీజీపీ ఇవాళ తెలంగాణ పోలీస్ దాకాడమీలో పాసింగ్ అవుట్ పేరెంట్ నిర్వహించారు పాసింగ్ అవుట్ పైరేటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు తెలంగాణలో వరద బాధితులకు సహాయ అర్థం పోలీసులు ఒకరోజు జీతాన్ని విరాళంగా అందజేశారు దానికి సంతోషంగా స్పందించినందుకు తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో డీజీపీ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు**



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# ఎన్నికల నిర్వహణకు సహకరించాలి జిల్లా కలెక్టర్

రంగారెడ్డి సెప్టెంబర్ 11 ప్రజా స్వేచ్ఛ

రంగారెడ్డి జిల్లా ఇంటింటి సర్వేకు తోడ్పాటును అందిస్తూ ఓటరు జాబితా పక్కాగా రూపొందేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ శశాంక సూచించారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ 18 తేదీ వరకు ప్రీ రివిజన్ ఆక్టివిటీస్ నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించి అక్టోబర్ 29న డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. దానిని పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల పేర్లను జాగ్రత్తగా పరిశీలించాలని అన్నారు. ఎస్ఎస్ఆర్ - 2025లో భాగంగా బీ.ఎల్.ఓలు ఇంటింటి సర్వే నిర్వహించి కుటుంబ సభ్యుల పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో నిర్ధారణ చేసుకోవడం జరుగుతోందన్నారు. ఈ



నేపథ్యంలో ఇంటింటి సర్వేకు తోడ్పాటును అందిస్తూ ఓటరు జాబితా పక్కాగా రూపొందేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. జనవరి 6న తుది ఓటరు జాబితాను పబ్లికేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. అవసరం ఉన్న చోట పోలింగ్ కేంద్రాలను విభజించడం, కొత్త వాటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాంటి పోలింగ్ స్టేషన్లను గుర్తిస్తే, వాటి వివరాలను తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ ప్రక్రియ కోసం రాజకీయ పార్టీలన్నీ పోలింగ్ బూత్ ల వారీగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాలో ఏవైనా లోటుపాట్లు ఉంటే సవరించడం, ఓటరు జాబితాలో పేర్లు తొలగించిన వాటి విషయంలో సమగ్రంగా ఇంటింటి సర్వే చేపట్టి పరిశీలన చేస్తామని, డూప్లికేషన్ లు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నాగార్జున, కాంగ్రెస్ నుండి గొరిగే హరికృష్ణ, నెట్టు ధనుంజయ, బిఆర్ఎస్ నుండి జగదీష్, ఎమ్ఐఎమ్ నుండి మహ్మద్ తాహెర్, సిపిఎం నుండి పగడాల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులపై మందుబాబు వీరంగం





ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్

-మందు బాబు మద్యం సేవించి వీరంగం చేసినారు ఆ వ్యక్తిని వికారాబాద్ స్పెషల్ జుడీషియల్ మేజిస్ట్రేట్

సెకండ్ క్లాస్ నామాల అశోక్ కుమార్ జడ్జి గారు అతన్ని అరెస్టు చేసి ఒకరోజు జైలుకి పంపారు

-వివరాల ప్రకారం

కోటిపల్లి ప్రాజెక్టు వద్ద మద్యం తాగి హల్చల్ చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలానికి చెందిన శివకుమార్ ఆదివారం ప్రాజెక్టు సమీపంలో మద్యం తాగుతున్నాడు అతడిని పోలీసులు అడ్డుకొని బహిరంగ తాగొద్దని హెచ్చరించారు కానీ శివకుమార్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడి అనుచిత వాక్యాలు చేశాడు దీంతో పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు మంగళవారం జడ్జి ఒక రోజు జైలు శిక్ష విధించారు

# హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ స్థూపం వద్ద

## నల్ల బ్యాడ్జీలతో రైతులు నిరసన



యాచారం సెప్టెంబర్ 11 ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్

ఇబ్రహీంపట్నం యాచారం మండలం మేడిపల్లి హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటి స్థూపం వద్ద ఫార్మాసిటి వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో రైతులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా రైతులు కునురెరెడ్డి అచ్చిరెడ్డి, సామ నిరంజన్, కానమోని గణేష్, సందీప్ రెడ్డి మాట్లాడుతూ... ఫార్మాసిటి తో భూగర్భజలాలు కాలుష్యం అవుతాయని... గాలి లో వాయు కాలుష్యం కారకాలను వేద్దజల్లె అవకాశం ఉందని రైతులు ఈ ప్రాంతంలో మొదటి నుంచి ఫార్మాసిటి ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కంటే ముందు రైతులకు ఇచ్చిన హామీ కట్టుబడి ఉండాలని అన్నారు. కూర్మిద్ద మహిళ రైతు పంగ అనసూయమ్మ , తటిపర్తి కుందారపు నారాయణ , నానక్ నగర్, ముత్యాల మైపాల్ రెడ్డి రైతులు మాట్లాడుతూ... గతంలో కాంగ్రెస్ పార్టీ మీరు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి అలాగే ఫార్మాసిటీ రద్దు అనే మాటకు కట్టుబడి ఉండాలని ఇవ్వని భూములను తీసుకోబోమని చెప్పి మళ్ళీ కోర్టులో భూములు కావాలని ఆపిల్ వేయడం ఎంతవరకు సమంజసమన్నారు . ప్రభుత్వం వెంటనే మీరు అన్న మాటకు కట్టుబడి రైతుల భూములను నిషేధిత జాబితాల నుండి తొలగించి రైతులకు పూర్తి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో ఈ ప్రాంతంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి , సీతక్క , బట్టి విక్రమార్క , కోదండ రెడ్డి , పర్యటన సందర్భంగా చిన్న సన్నకారు రైతుల భూములు తీసుకోవడం చట్ట వ్యతిరేకం మీరు ఎవరు భూములు ఇవ్వకండి మా ప్రభుత్వం వస్తే గుంట భూమి కూడా తీసుకోమని చెప్పి రైతులకు అండగా ఉన్నారు ఆ మాటని నిలబెట్టుకోవాలని రైతులు అన్నారు. ఈకార్యక్రమంలో యాచారం మండలం లోని కూర్మిద్ద, తటిపర్తి, నానక్ నగర్ , మేడిపల్లి రైతులు పాల్గొన్నారు

# కొత్త ఆధార్ సెంటర్ లు ఏర్పా టు చేయండి

## -జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 11ప్రజా స్వేచ్ఛ

ప్రస్తుతం ఆధార్ సెంటర్లు లేని మండలాల్లో కొత్తగా ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశిం చారు.జిల్లా పాలనాధికారి రాజ ర్షి షా తన ఛాంబర్ లో నాల్గవ డిస్ట్రిక్ట్ లెవెల్ ఆధార్ మానిట రింగ్ కమిటీ సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ఆధార్ సెంటర్లు లేనటువంటి మండలాలలో కొత్త ఆధార్ సెం టర్లు వచ్చే విధంగా చూడాలని రాష్ట్ర యుఐడిఏఐ నీ ఆదేశిం చారు. ట్రైబల్ మండలాలలో జరుగుతున్నటువంటి పివిటిజి పీఎం జన్మాన్ లో భాగంగా ఇం కా మిగిలి ఉన్న ఎన్రోల్మెంట్స్ ని తొందరగా పూర్తి చేయాలని సూ చించారు. పౌరులు తమ యొ క్క ఆధార్ ను 10 సంవ త్సరా లు దాటిన వారందరూ కచ్చి తంగా తమ యొక్క ఆధార్ ని దగ్గర్లో ఉన్న ఆధార్ సెంటర్ వెళ్లి అప్డేట్ చేసుకోవాలని, కమిటీ మెంబర్స్ ద్వారా తమతమ డిపార్మెంట్ వారికి అవగాహన ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ యువరాజ్ మార్మాట్, అడిష నల్ ఎస్పీ సురేందర్, అసిస్టెంట్ కలెక్టర్, డి.ఎస్.పి, రాష్ట్ర యు ఐడిఐ అసిస్టెంట్ మేనేజర్ మ హమ్మద్ సహెూబన్, ఎల్డిఎం, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, ఐటిడిఏ జెడిఎం, డిపిఓ, కలెక్టరేట్ సూ పర్డెంట్, పోస్టల్ డిపార్ట్మెంట్, జిల్లా విద్యాశాఖ అధికారి, ఈడీ ఎం., టీఎస్పీఎస్ డిఎం, సిఎస్సి కోఆర్డినేటర్, తదితరులు పాల్గొ న్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు

## వరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



యాచారం సెప్టెంబర్ 11 ప్రజా స్వేచ్ఛ

ఇబ్రహీంపట్నం ప్రజా భవన్ లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం లోని మంథన్ గౌరెల్లి, కొత్తపల్లి, మేడి పల్లి, ధర్మన్న గూడ గ్రామాలకు సంబందించిన పలువురి లబ్ది దారులకు సుమారు 2 లక్షల 38 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పంపిణి చేయడం జరిగింది . ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో నియోజక వర్గానికి చెందిన జిల్లా, బ్లాక్, మండల, మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతిని కాపాడాలి





-విజ్ఞానానికి నేపథ్యం వినాయకుడు
-సనాతన ధర్మమే నిజమైన ధర్మం
-అందరూ బాగున్నప్పుడే సమాజం బాగుంటుంది
-సంస్కృతి సేవల అభినందనీయం
-కె.పి.హెచ్.బి. సిఐ వెంకటేశ్వరరావు



కూకట్ పల్లి ప్రజా స్వేచ్ఛ

సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత అందరి పైన ఉందని కె.పి.హెచ్.బి. పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వరరావు అన్నారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరు ఉంది నాకు కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో కె.పి.హెచ్.బి. కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని మండపం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు సాంస్కృతిక సాంప్రదాయ బద్ధంగా నృత్యాలు చేశారు. రంగురంగుల హరివిల్లును వెదజల్లే విధంగా ఏర్పాటు చేసిన లైట్ల మధ్యన చిన్నారులు చేసిన నృత్యాలు అందరిని కట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కే.పి.హెచ్.బి. సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విజ్ఞానానికి నేపథ్యం వినాయకుడని వినాయక పర్వ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన పలు వినాయకుల వద్ద భక్తి శ్రద్ధలతో పండగ జరుపుకోవాలని సూచించారు. సనాతన ధర్మాన్ని కాపాడుతూ ఇతర మతాలను గౌరవించాల్సిన బాధ్యత పౌరుల పైన ఉందన్నారు. సమాజంలో అన్ని వర్గాల వారు బాగున్నప్పుడే సమాజం బాగుంటుందని అన్నారు. కె.పి.హెచ్.బి. కాలనీలో సాంస్కృతిక సంస్థను ఏర్పాటు చేసి వినాయక నవరత్రోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సంప్రదాయ నృత్యం చేసిన చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావుకు కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజీవ్ రావు, మేకల మైకల్, దేవ సహాయం రవి, రాజేష్ గౌడ్,అరవింద్ రెడ్డి, నలినీకాంత్, లుంగీరాజు, రాజు ముదిరాజు, శేషగిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత..!!




మెదక్ జిల్లా ప్రజా స్వేచ్ఛ

మెదక్ జిల్లాలోని అల్లాదుర్గం అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్న సంఘటన అల్లాదుర్గం బుధవారం చోటుచేసుకుంది  పరిధిలోని ఐబీ చౌరస్తా వద్ద బుధవారం చోటు చేసుకుంది. అల్లా దుర్గం ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఐబీ చౌరస్తా వద్ద వాహన తనిఖీ చేస్తుండగా పటా న్ చెరువు నుంచి పిట్లంకు బొలేరో వాహనంలో 3.5 టన్నుల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా అల్లాదుర్గం ఐబీ చౌరస్తా వద్ద పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. బొలేరో డ్రైవర్ కదావత్ శ్రీనును అదుపులోకి తీసుకున్నామన్నారు. బియ్యాన్ని స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. పట్టుబడిన బియ్యాన్ని పెద్ద శంకరం పేట గోదాం లో బద్రపరిచినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## తొర్రూరు దేవాదాయ భూముల అక్రమనపై విచారణ జరిపించాలి.

-సేవాలాల్ సేన తొర్రూరు మండల ఇన్చార్జి జాటోత్ సురేష్ నాయక్.
-ప్రజావాణి వైస్ చైర్మన్ చిన్నారెడ్డి కి వినతి.



ప్రజా స్వేచ్ఛ :తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డు లో ఉన్న  దేవాదాయ భూములు ఆక్రమణకు గురయ్యాయని వీటిపై విచారణ జరిపించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన తొర్రూరు మండల ఇన్చార్జి జాటోతు సురేష్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం హైదరాబాదులోని ప్రజావాణిలో తొర్రూరులోని దేవాదాయ భూముల అన్యాక్రాంతం పై విచారణ జరిపించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డులో ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ భూములు సర్వేనెంబర్ 130 లో గల 6 ఎకరాలు గల ఎండోమెంట్ భూములో కొంత ఆక్రమణకు గురైందని... ఆక్రమణదారులకు తొర్రూరు మున్సిపల్ శాఖ నిర్మాణాల కోసం పర్మిషన్లు ఇస్తూ ఆక్రమణదారులను ప్రోత్సహించడమేమిటని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో దసరా ఉత్సవాలు జరుపుతున్న కమిటీ ఎండోమెంట్ స్థలంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను నిధులు కావాలని విన్నవించగా ఎర్రబెల్లి దయాకర్ రావు ఎమ్మెల్యే నిధులనుండి సహకారం అందిస్తే కొంతమేర గోడ ఏర్పాటు చేయడం జరిగిందని దానితో కొంత ఆక్రమణకు గురికాకుండా కాపాడడం జరిగిందని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే స్పందించి ఈ విషయంపై తగు విచారణ జరిపించి ఎండోమెంట్ భూములలో చుట్టూ బౌండరీస్ ఏర్పాటు చేస్తే ఆక్రమణకు గురికాకుండా ఉంటుందని అన్నారు. అసలు ఎండోమెంట్ భూమి ఎంతో దాని బౌండరీస్ ఏర్పాటు చేసి ఆక్రమించిన ఆక్రమణదారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పాడి కౌశిక్ రెడ్డిపై ఫైర్ అయిన టీడబ్ల్యూసిడిసి చైర్ పర్సన్ బండ్రు శోభారాణి



ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ:

మహిళలను అవమానిస్తే చెప్పు దెబ్బల పాలవుతావు.పార్టీ పిరయింపులమీధ మాట్లాడే నైతిక అర్హత లేని పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ. పెళ్ళాం పిల్లలని అడ్డం పెట్టుకొని గెలిచిన వ్యక్తివి నువ్వు. మహిళల గురించి మాట్లాడే ముందు నీ ఇంట్లో నీ తల్లి,నీ భార్య,నీ బిడ్డ కూడా మహిళలే అని గుర్తుపెట్టుకో కబర్ధర్ కౌశిక్. చీర ,గాజులు మాకు కాదు పంపేది బిఆర్ఎస్ పార్టీ అధినేతలు కేసీఆర్, కేటీఆర్ కి పంపు. నువ్వు బయటకు వచ్చి తెలంగాణ మహిళలకు బహిరంగంగా క్షమాపణ చెప్పకపోతే చెప్పు దెబ్బలు తింటవ్ పాడి కౌశిక్ రెడ్డిని బలి పశువుగా వాడుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ. నీ రాజకీయ పుట్టుక ఎక్కడ మొదలైందో గుర్తు చేసుకోవాలని హెచ్చరిస్తున్నా అని అన్నారు.

# చిరకాల స్వప్నం నెరవేరిన వేళ

-మెదక్ మెడికల్ కాలేజీ మంజూరు చేస్తూ అనుమతులు రావడం శుభ పరిణామం
-శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు
-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహా
-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,



మెదక్ జిల్లా ప్రజా స్వేచ్ఛ

మెదక్ లో  మెడికల్ కలశాల మంజూరి సందర్భంగా పీళ్ళికొటాలలో ఉన్న తాత్కాలిక మెడికల్ కళాశాల భవనాన్ని బుధవారం  జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలిసి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పరిశీలించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.. మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం పక్కన నిర్మించనున్న శాశ్వత మెడికల్ కాలేజీ భవన నిర్మాణ స్థలాన్ని కలెక్టర్ రాహుల్  రాజ్ తో కలిసి ఎమ్మెల్యే రోహిత్ రావు  జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏ బ్లాక్, సి బ్లాక్ భావనాలను, సమకూర్చిన, ఫర్నిచర్, పరికరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మేము అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలలోనే మెడికల్ కాలేజీ మంజూరు అయిందన్నారు. జిల్లా ప్రజల ఆకాంక్ష నెరవేరిన వేళ వైద్య విద్యకు న్యాయం చేసిన వేళ జిల్లాలో యువత ఇంజనీర్లుగా డాక్టర్లుగా ఐఏఎస్ ఐపీఎస్ ఆఫీసర్లుగాతయారయ్యే వేల ఎన్నో అవాంతరాల తర్వాత ఎట్టకేలకు మెదక్ మెడికల్ కాలేజ్ మంజూరి చేసినందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు జిల్లా కలెక్టర్ కు, అధికారులకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కృతజ్ఞతలు తెలిపారు....నర్సింగ్ కళాశాల,మెడికల్ కళాశాల ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే సూచించారు..జిల్లా అభివృద్ధికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు....అనంతరం పీళ్ళికొటాలలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన మెడికల్ కళాశాల భూమినిశాననసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ పరిశీలించి భవన నిర్మాణాలకుప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకొంటున్నట్లు



వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా పునర్విభజనలో భాగంగా మెదక్ ప్రత్యేక జిల్లా అయినా కూడా అంత అభివృద్ధి చెందలేదని జిల్లా అభివృద్ధిలో విద్యా ,వైద్యం సౌకర్యాలు మెరుగు ప్రధాన పాత్ర పోషిస్తాయని చెప్పారు  వైద్య కళాశాల మంజూరు కావడం దీని వెనక విశేష కృషి చేసిన జిల్లా మంత్రివర్యులు, శాసనసభ్యులు, హెల్త్ సెక్రెటరీ , ధన్యవాదాలు తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యాధికారులు ఉండడం స్థానికంగా ఉండి  పేద ప్రజలకు  ఉచిత వైద్య సేవలు అందించాలని వైద్య కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న మెడికల్ యంత్రాంగానికి అభినందనలు తెలిపారు.అంతకుముందు  మెదక్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు రాందాస్ చౌరస్తాలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి మిఠాయిలు తినిపించకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ శివ దయాల్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ వార్డ్ కౌన్సిలర్లు, వివిధ ప్రభుత్వ అధికారులు , మెడికల్ కళాశాల సిబ్బంది ప్రజాప్రతినిధులు  పాల్గొన్నారు

# నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి

-డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,
నిజాంపేట్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్

కుత్బుల్లాపూర్ప్రజా స్వేచ్ఛ

నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ కు చెందిన ఎస్. సుధా భర్త ఎస్. ఈశ్వర్ రెడ్డి నిరుపేద కుటుంబం అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆ నిరుపేద కుటుంబాన్ని



ఆదుకునేందుకు చికిత్స నిమిత్తం వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 1 లక్ష రూపాయల ఎల్.ఓ.సి. ని మంజూరు చెయ్యించి కుటుంబ సభ్యులుకు చేయూతనందించారు. ఈ సంధర్భంగా ఎల్.ఓ.సి.ని నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగ రాయ ప్రసాద్ నిరుపేద కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట బి.ఆర్.ఎస్ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి సాంబ శివా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట సమీపంలోని చాకలి గిద్ద చెరువు వద్ద గణనాథుల నిమజ్జనానికి ఏర్పాట్లు

**-పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి ,సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్**





**న్యూస్, ఆలేరు ఆర్సీ : ప్రజా స్వేచ్ఛ**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశానుసారం పట్టణంలో ఏర్పాట్లు చేస్తున్న సిబ్బందికి గణేష్ నిమజ్జనంలో భాగంగా ఎలాంటి అపశృతులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని నిమజ్జనం చేసే ప్రాంతంలో లైటింగ్,మరియు క్రేన్,సిబ్బంది అందుబాటులో ఉండి ఎక్కువగా వినాయకులు నిమజ్జనం అయ్యేవిధంగా 15.16.17. తేదీలలో తప్పనిసరిగా క్రేన్ ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్. ఈ యొక్క కార్యక్రమంలో యాదగిరిగుట్ట పట్టణ యువ నాయకుడు బిట్టు హరీష్ , మున్సిపల్ ఎస్సై కిరణ్ బాబు, ముగ్గురు ఏఎస్ఐలు,మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసే కార్యకర్తలు, నమ్మిన ఆశయం కోసం కట్టుబడిన పార్టీ బీజేపీ





**-గ్రేటర్ లోనే అత్యధికంగా సభ్యత్వ నమోదు చేయించాలి**
**-ప్రతీ ఒక్కరు ఓ ప్రజాప్రతినిధి కావాలి**
**-కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్**

**శేరిలింగంపల్లి ప్రజా స్వేచ్ఛ**
గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి లో గల ఎస్ఆర్ కన్వెన్షన్ లో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరిగిన సంస్థాగత పర్వం బీజేపీ సభ్యత నమోదు కార్యక్రమంలో కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతీ ఒక్కరు ఓ ప్రజాప్రతినిదిగా మారి



గ్రేటర్ హైదరాబాద్ లోనే అత్యధికంగా బిజెపి సభ్యత్వం నమోదు చేపించాలని అన్ని అన్నారు. దేశంలోనే అత్యధిక సభ్యత్వం గల పార్టీ బిజెపి పార్టీ నే నని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాల్సిన భాధ్యత మీ అందరి పై ఉందన్నారు. తెలంగాణలో వ్యక్తుల కోసం కాకుండా, స్వచ్ఛమైన, నీతివంతమైన పాలన సాగాలంటే, బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు ప్రపంచ చిత్రపటం మీద భారతదేశ ఔన్నత్యాన్ని సగౌర్వంగా నిలబెట్టిన బిడ్డ నరేంద్రమోదీ దీనిని మరింత ముందుకు తీసుకుపోవాలంటే మోదీగారికి 400 సీట్లు ఇద్దామని కోరుకున్నాం కానీ. ఎక్కడో దారితప్పింది అని ప్రజలు అనుకుంటున్నారు. నెహ్రూ తరువాత మూడవసారి ప్రధాని అయిన వ్యక్తి నరేంద్రమోదీ, అధికాంలోకి వచ్చిన పార్టీ బీజేపీ. బీజేపి లక్ష్యం పెట్టుకున్న 50 లక్షల సభ్యత్వం కావాలంటే ప్రతి ఇంటికి వెళ్ళాలని కోరుకుంటున్నా. నాయకులు సామర్థ్యం నాకు తెలుసు తెలంగాణలో అత్యధిక సభ్యత్వ నమోదు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చేయాలని విజ్ఞప్తి చేస్తున్న. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి లోని రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,మాజీ కార్పొరేటర్లు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు,బూత్ కమిటీ ఇంచార్జిలు,బూత్ కమిటీ అధ్యక్షులు,శక్తి కేంద్రల ఇంచార్జిలు,డివిజన్ నాయకులు,బీజేవైఎం నాయకులు, యువ మోర్చా నాయకులు,మహిళా మోర్చా నాయకులు,కిసాన్ మోర్చా నాయకులు,ఎస్సీ మోర్చా నాయకులు,ఎస్టి మోర్చా నాయకులు,మైనారిటీ మోర్చా నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు జరుగుతున్న విషయం ఎంఈఓ డిఇఓ లకు తెలవదట.







**-కొల్చారంలో మొక్కుబడిగా స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు.**
**-మండల స్థాయి క్రీడా పోటీలపై సమాచారం లేదంటున్న ఎంఈఓ,డీఈవోలు**
**-జిల్లా విద్యాధికారి మండల ప్రత్యేక అధికారిగా ఉన్న కొల్చారంలో మొక్కుబడి క్రీడా పోటీలు.**
**-అంతా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకే తెలుసు అంటున్న అధికారులు.**

**మెదక్ జిల్లా ప్రజా స్వేచ్ఛ**
మెదక్ జిల్లాలోని కొల్చారంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీలు మొక్కుబడిగా సాగుతున్నాయి క్రీడా పోటీలు కొల్చారం లో జరుగుతున్న విషయం కనీసం ఆ శాఖ అధికారులకు తెలియకపోవడం. గమనార్హం. గ్రామస్థాయి నుండి నైపుణ్యం గల క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చి వారికి సరైన శిక్షణ




అందించడం కోసం తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో కబడ్డీ ,వాలీబాల్, కోకో లాంటి క్రీడా పోటీలను నిర్వహించి నైపుణ్యం గల క్రీడాకారులకు వెలుగు తీయడం కోసం మండల స్థాయి జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ అధికారులను ఆదేశించింది విద్యాశాఖ అధికారులు ఈ క్రీడా పోటీల విషయం తమకేమీ పట్టనట్లు అంత ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లపై పెట్టి చేతులు దులుపుకున్నారు. దీంతో పిఈటిలు మండల స్థాయిలో మొక్కుబడిగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. కొల్చారం మండల ప్రత్యేక అధికారిగా జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ ప్రస్తుతం కొనసాగుతున్నారు.. కానీ తన సొంత శాఖలో జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీలు విషయం జిల్లా విద్యాధికారికి కనీసం మండల విద్యాధికారికి కూడా తెలియకపోవడం గమనార్హం. బుధవారం మండల కేంద్రమైన కొల్చారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ విషయం కొల్చారం ఎంఈఓ నీలకంఠం, మండల ప్రత్యేక అధికారైన జిల్లా విద్యాశాఖ అధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ లకు కనీస సమాచారం లేకుండానే క్రీడా పోటీలు మొదటి రోజు కార్యక్రమం ముగించారు. ఈ విషయమై ఎంఈఓ , డీఈఓ లను అడగగా కొల్చారంలో క్రీడా పోటీలు జరిగిన విషయం తెలువదని తెలవదు అన్నారు. బుధవారం కొల్చారంలో క్రీడా పోటీలు నిర్వహించారని తెలుపగా క్రీడల ముగింపు రోజు మీడియాకు సమాచారం ఇస్తామంటూ సమాధానం దాటవేశారు. క్రీడా పోటీల నిర్వహణ పట్ల విద్యాశాఖ అధికారుల చిత్తశుద్ధికి ఇది నిదర్శనంగా పేర్కొనవచ్చు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని మండల స్థాయి జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రణాళిక బద్ధంగా జరిగేలా చూడడంతోపాటు నైపుణ్యం గల గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చేలా క్రీడా పోటీల ను నిర్వహించాలని మండలంలోని యువకులు కోరుతున్నారు.

## బీసీ కమిషన్ సభ్యులుగా రాపోలు జయప్రకాష్ ని నియమించిన సీఎంకి, మంత్రులకి ధన్యవాదాలు తెలిపిన ఏలూరి సుదర్శన్



**ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పద్మశాలి ముద్దుబిడ్డ , పీసీసీ ప్రధాన కార్యదర్శి రాపోలు జయ ప్రకాష్ ని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులుగా నియమించిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి , ఉత్తమ్ కుమార్ రెడ్డికి , తుమ్మల నాగేశ్వరరావు కి , కొండా సురేఖ కి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు తెలిపారు .

## శ్రీ విఘ్నేశ్వర ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**వరంగల్ జిల్లా ప్రతినిధి: ప్రజా స్వేచ్ఛ**
శివనగర్ 35 డివిజన్ శ్రీ విఘ్నేశ్వర ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ కానుగంటి స్వామి ఆధ్వర్యంలో అన్నప్రసాదం వితరణ జరిగింది. ఇట్టి కార్యక్రమం కి 35 డివిజన్ మాజీ కార్పొరేటర్ దిడ్డి నాగరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనుమాండ్ల నగేష్ మధ్యర్ల రామ్మూర్తి , బొమ్మగాని మోహన్, మెరుగు శ్రీకాంత్ , గంగుల సురేష్, కళ్లెపు వంశీ, మెరుగు ప్రశాంత్, మోటపోతుల అభి, బొమ్మ గాని యజ్ఞేత్ , నాకిన బోయిన సంతోష్, బొల్లోజు కిరణ్, రాగి వేణుగోపాల్, రాగి వెంకటేశ్వర్లు , రాగి దామోదర్, సోమ శ్రీనివాస్ , గొల్లని దుర్గయ్య, చెన్నూరి సమ్మయ్య , కురిమేళ దేవేందర్ , నాగపురి నరేష్ , కొంక భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.
ఇట్టి కార్యక్రమానికి అన్నదాన ప్రసాద వితరణ చేసినటువంటి కొడమల్ల సంపత్ కు శ్రీ విఘ్నేశ్వర అసోసియేషన్ కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# మిత్రుడి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం

**ప్రజా స్వేచ్ఛ నర్సంపేట ఆర్సీ:**
మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన ఉప్పుల సుగుణ ఇటీవల అనారోగ్యముతో మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న మృతురాలి చిన్న కుమారుడు ఉప్పుల వీరస్వామి తో ఎస్. ఎస్.సీ 1995-96 బ్యాచ్ చెన్నారావుపేట లో చదువుకున్న తోటి మిత్రులు బుధవారం స్నేహితుడి తోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో ఎస్. ఎస్.సీ 1995-96 బ్యాచ్ బొంత రవిందర్, కుండె కుమారస్వామి, వరంగంటి సంతోష్ కుమార్, దొంతి సంతోష్ కుమార్, కేశబోయిన నర్సింహారాములు, నన్నెబోయిన కుమారస్వామి, కోరే రమేష్, బొజ్జ విజయ్, పిట్టల కుమారస్వామి, కొమురవెల్లి సంతోష్ కుమార్, ననుమాస కర్ణాకర్, రవి, సంపత్ తదితరులు ఉన్నారు.



# మెదక్ కలెక్టర్ ఉపాధ్యాయుడిగా మారిన వేళ





-పాపన్నపేట మండలం కస్తూరిబా గాంధీ విద్యాలయం,
-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ జిల్లా ప్రజా స్వేచ్ఛ**
మెదక్ జిల్లాలోని పాపన్నపేట కస్తూరిబా గాంధీ విద్యాలయం అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని, ఆరోగ్య కేంద్రంలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కస్తూరిబా విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పాపన్నపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నికలెక్టర్. ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో గదులను, స్టాక్ రూమ్ ను, వంటలను కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా కలెక్టర్ పాఠాలు బోధించిన విద్యార్థినుల సామర్థ్యాలను విద్యా బోధన, పరిశీలించారు సంతృప్తి వ్యక్తం చేశారు . విద్యాలయ పరిశుభ్రతకు తీసుకుంటున్న చర్యల గురుంచి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కస్తూర్బా గాంధీ విద్యాలయ మరింత బలోపేతం చేస్తుందని విద్యార్థినులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని, వసతి గృహాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థులకు వడ్డించే ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, మంచినీటి ప్లాంట్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ రక్షిత మంచినీరు అందించాలన్నారు. సకాలంలో సిలబస్‌ను పూర్తిచేసి ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. లటాయిలెట్స్ ను పరిశీలించి వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నాణ్యమైన మెనూ అందించాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సీజనల్ వ్యాధులు ప్రభల కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, జ్వరమే కదా అని అశ్రద్ధ తగదు అన్నారు. రక్త నమూనాలను అందజేసి పరీక్షలు తెప్పించుకోవాలని అందుకు తగినట్లుగా వైద్యం పొందాలన్నారు. డాక్టర్ లు ప్రతి పేషంట్ కు కె షీట్ ను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్యం అందించాలని,ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. వార్డు ను సందర్శించి పేషంట్ లతో మాట్లాడారు. అధికారులు గ్రామాలలో పర్యటిస్తున్నారని పారిశుధ్యం మెరుగు కు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత ఉర్దూ జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం

**వరంగల్ జిల్లా ప్రతినిధి:ప్రజా స్వేచ్ఛ**
ప్రభుత్వం ద్వారా వచ్చిన లక్ష రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందచేసిన వరంగల్ ఉర్దూ జర్నలిస్ట్ నాయకులుటియూడబ్లుజేఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు కమిటీకి కృతజ్ఞతలు తెలిపిన దివంగత జర్నలిస్ట్ యూసుఫ్ షరీఫ్ కుటుంబ సభ్యులు వరంగల్ లో గత మూడు దశాబ్దాలుగా ఉర్దూ జర్నలిస్టుగా సేవలందించి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన వరంగల్ చార్ బౌళి ప్రాంతానికి చెందిన సీనియర్ ఉర్దూ జర్నలిస్టు యూసుఫ్ షరీఫ్ కుటుంబ సభ్యులకు, ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం ఒక లక్ష రూపాయలు చెక్ వచ్చే విధంగా సహాయ సహకారాలు అందించిన టియూడబ్లుజేఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు అధ్యక్షుడు సాజిద్ పాషా, తోటి వరంగల్ ఉర్దూ జర్నలిస్టులకు యూసుఫ్ షరీఫ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఉర్దూ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా మాట్లాడుతూ మృతుడు యూసుఫ్ షరీఫ్ కుటుంబానికి ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం లక్ష రూపాయలు రావడానికి సహాయపడిన టియూడబ్లుజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎ మాజిద్, జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ కి, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఐజేయు తెలంగాణ అధ్యక్షులు విరహత్ అలి, వరంగల్ డిపిఆర్ఓ అయూబ్ ఆలి, రాష్ట్ర నాయకులు సీనియర్ జర్నలిస్టు గాడిపెల్లి మధు, టీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా సెక్రెటరీ ఎంఎ నయీం, కోశాధికారి ఎండి అమీర్ ఖాన్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, సెక్రెటరీ సదయ్య, కార్యవర్గ సభ్యులు ఎండి నయీం పాష కి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. యూసుఫ్ షరీఫ్ కుటుంబం చాలా పేదరికంగా ఉన్నందువల్ల, యూసుఫ్ షరీఫ్ కుటుంబానికి ఎల్లప్పుడూ ఉర్దూ జర్నలిస్టుల కమిటీ సహాయ పడుతుందని ప్రభుత్వం నుండి వచ్చే డబల్ బెడ్ రూమ్ లో కూడా మేము మాట్లాడి ఇప్పించేలా పనిచేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషాతో పాటు, కోశాధికారి ఎండి. అమీర్ ఖాన్, సలహాదారులు ఇస్మాయిల్ జబి, ఉపాధ్యక్షులు ఎండి అక్రమ్, ఉపకార్యదర్శి ఎండి రియాజొద్దీన్, ఆర్గనైజర్ సెక్రెటరీ యాహియా జాబ్రీ, కార్యవర్గ సభ్యులు ఎండి బాబర్, ఎండి బషీర్, మహమ్మద్ అజాజ్, సీనియర్ జర్నలిస్టులు అక్తర్ హుస్సేన్, హుస్సేన్ పాషా, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ నయీం పాషా తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని అధికారంగా నిర్వహించాలి

**ప్రతినిధి, కేసముద్రం:ప్రజా స్వేచ్ఛ**
సెప్టెంబర్ 17న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ ,మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి చాకిరి విముక్తి కోసం నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందన్నారు. నైజాం సర్కార్ అండదండలతో గ్రామాలలో దొరలు భూస్వాములు ప్రజలను చిత్రహింసలకు గురిచేసి అరాచక పాలన కొనసాగించారన్నారు. దొడ్డి కొమురయ్య అమరత్వంతో ఎర్రబారిన తెలంగాణ లో రావి నారాయణరెడ్డి, మక్దుమ్ మోహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది అమరత్వం పొంది పేద ప్రజలకు భూస్వాముల దగ్గర నుంచి 10 లక్షల ఎకరాల భూమిని పంచి 3000 గ్రామాలను విముక్తి చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కే దక్కుతుందన్నారు. విరోచిత పోరాటం కలిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని బిజెపి అనుబంధ సంస్థలు ఆనాడు నైజాం సర్కార్ కు వత్తాసు పలికిందని, బిజెపి ఈ రోజున తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లిం పోరాటంగా చరిత్రను వక్రీకరించుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరవీరుల చరిత్రను మరచి ఆనాడు వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో నైజం ప్రభువైన మీరు ఉస్మాన్ ఆలీ ఖాన్ కు ఏ విధంగా గవర్నర్ పదవి ఇస్తారని ప్రశ్నించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో రాబోయే రోజుల్లో భూ పోరాటాలు నిర్వహించి పేదలకు భూమిని పంచుతామని అన్నారు. ప్రస్తుత ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమైన సెప్టెంబర్ 17న తెలంగాణ సాయుధ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మడత నారాయణ, దాసరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.




# గుండ్లగూడెంలో పలు కుటుంబాలను పరామర్శించిన గొంగిడి మహేందర్ రెడ్డి





**ఆలేరు ఆర్సీ:ప్రజా స్వేచ్ఛ**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామంలో బుధవారం రోజు పలు కుటుంబాలను పరామర్శించిన గొంగిడి మహేందర్ రెడ్డి 1) ఇటీవల అకాల మరణం చెందిన చెక్కిల పరశురాములు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం నింపడం జరిగింది. 2) కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురైనటువంటి బింగి నరేష్ గౌడ్ నీ పరామర్శించి వారికి మనోధైర్యం నింపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండ్లగూడెం టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ



**ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం బుధవారం తూర్కపల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దేశ్య నాయక్ నిర్వహించగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, బీజేపీ పార్టీ నుండి శత్రు నాయక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకులు ఓటు నమోదు చేయించు కోవాలని, ఓటు హక్కు ఉన్నవారు ఒక చోట నుండి మరో చోటుకు మార్పు చేసుకోవాలి అనుకుంటే ఫారం 8 నింపి బూత్ లెవెల్ ఆఫీసర్ కి ఇవ్వాలని తగు సలహాలు సూచనలు ఇచ్చారు.

# కోర్టుకు హాజరైన జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాములు యాదవ్



**ఆలేరు ఆర్సీ:ప్రజా స్వేచ్ఛ**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని గవర్నమెంట్ హాస్టల్లో వైష్ణవి, భవ్య యాదవ్ ఉరిబెట్టుకొని చనిపోయినప్పుడు జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ ఆధ్వర్యంలో భువనగిరి హైవేను దిగ్బంధం చేసిన కేసులో భువనగిరి కోర్టుకు హాజరై వస్తున్న జాతియ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, మోడీ రాందేవ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి భాషాబోయిన నవీన్ యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షుడు భాషబోయిన ప్రదీప్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కోలాట కోలలు పంపిణీ చేసిన మస్కు లత నరేందర్ దంపతులు



**ఆలేరు ఆర్సీ: ప్రజా స్వేచ్ఛ**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని అంగడి వద్ద హనుమాన్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళలకు పద్మావతి డయాగ్నోస్టిక్ సెంటర్ యజమాని మస్కు లత నరేందర్ దంపతులు కోలాట కోలలు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా మస్కు నరేందర్ మాట్లాడుతూ మా నాన్న కీర్తి శేషులు మస్కు పోషయ్య జ్ఞాపకార్థం కోలాట కోలలు మహిళలకు పంపిణీ చేశామని అన్నారు విగ్నేశ్వరుని ఆశీస్సులు అందరి మీద ఉండాలని కోరుకుంటున్నాము అన్నారు .ఈ కార్యక్రమంలో హనుమాన్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు , భక్తులు ,

# బునాదిగాని చెరువును మినీ రిజర్వాయర్ గా మార్చాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్**



ప్రజా స్వేచ్ఛ భువనగిరి నియోజకవర్గం
బునాదిగానిచెరువును మినీ రిజర్వాయర్ గా మార్చి గోదావరి జలాలతో నింపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్,చేశారు.మూసీ ప్రక్షాళన బునాది గాని,భీమలింగం కాలువల్లోకి గోదావరి జలాలను అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జిల్లా కమిటీ చేపట్టిన మోటార్ సైకిల్ యాత్ర రెండో రోజు పైల్వాన్ పురం గ్రామంలో బునాది గాని చెరువును పరిశీలించారు.బునాది గాని కాల్వ పైభాగం నుండి వెళ్తున్న కాలేశ్వరం ప్రాజెక్టు కాలువకు తూమును ఏర్పాటు చేసి బునాది గాని చెరువును గోదావరి జలాలతో నింపాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే గోదావరి జలాలను అందించేందుకు ప్రణాళికల రూపొందించాలని స్థానిక భువనగిరి, ఆలేరు,తుంగతుర్తి అధికార పార్టీ ఎమ్మెల్యే లు ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు బునాదిగాని చెరువులో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు నష్టపరిహారం అందించాలని కోరారు అదేవిధంగా కాలువ ఆక్రమణకు గురికాకుండా ప్రభుత్వం సర్వే చేయించి కాపాడాలన్నారు.బునాదిగాని కాలువ నీరు వస్తున్న కాలువ లెవలింగ్ సక్రమంగా లేదన్నారు వెంటనే కాలువను వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు 2006లో ప్రారంభమైన బునాది గాని కాలువ 18 సంవత్సరాలు అవుతున్న పూర్తి చేయలేకపోయారన్నారు 98 కిలోమీటర్లు కాలువను ఇప్పటి వరకు కేవలం 34 కిలోమీటర్లు మాత్రమే పూర్తి చేశారన్నారు 18 సంవత్సరాల్లో కేవలం 34 కోట్ల రూపాయలు కేటాయించారన్నారు 269 కోట్లను కేటాయిస్తే కాలువ పూర్తి అవుతుందని ప్రభుత్వం ప్రతిప్రాదనలు గతంలో పంపిన నేటికి నిధులు విడుదల చేయలేదన్నారు ఇటివల నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భువనగిరి లో జరిగిన సమావేశంలో కాలువ పూర్తి చేస్తామని చెప్పారు తప్ప నిధులు మంజూరు పై ఎలాంటి ప్రకటన చేయలేదన్నారు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మోటార్ సైకిల్ యాత్ర బృంద సభ్యులు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం,దాసరి పాండు,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,గడ్డం వెంకటేష్,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లిముత్యాలు,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక శ్రీశైలం రెడ్డి,తుర్కపల్లి సురేందర్,అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్,వలిగొండ మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్,శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి భిక్షపతి,స్థానిక నాయకులు బంధారపు దనుంజయ్య,రేపాక ముత్యాలు, రాగీరు కృష్ణస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## కేంచ రాజమణి కుటుంబాన్ని పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్



ప్రజా స్వేచ్ఛ కేసముద్రం :
కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామానికి చెందిన కేంచ మొగిలి భార్య కేంచ రాజమణి ఇటీవల బైక్ పై నుండి జారిపడి మృతి చెందగా విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుమారులు రాధాకృష్ణ, సూర్యకుమార్,లను పరామర్శించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి సమ్మయ్య గౌడ్ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా కల్పించారు. ఈ పరామర్శలో వీరితోపాటు సమ్మి గౌడ్ ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్, చిలువేరు సాయి గౌడ్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, చాగంటి రాము, గంధసిరి సోమన్న, మోడం రాజు,షేక్ జానీ, మహమ్మద్ సైదులు, చిట్టె కుమార్,కందల శ్రీకాంత్,రఫీ,సింగని వేణు తదితరులు ఉన్నారు.


## నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన యుగేందర్ గౌడ్ కి ఘన సన్మానం

**-యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం.**



ప్రజా స్వేచ్ఛ భువనగిరి నియోజకవర్గం
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన యుగేందర్ గౌడ్ ని కలిసి సన్మానించిన యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పూసకూరి లింగస్వామి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి చిన్నపాక నరేందర్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు శ్యామల సాయికుమార్ యూత్ కాంగ్రెస్ నాయకులు పబ్బు శివ ఓర్సు మనోజ్ కుమార్ బత్తిని మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ని మర్యాదపూర్వంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పత్రికా విలేకరులు



ప్రజా స్వేచ్ఛ భువనగిరి నియోజకవర్గం
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్సై యుగేందర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈతాప రాములు తరంగాలు పత్రిక విలేకరి బల్గూరి వెంకట్ రెడ్డి తొలి అడుగు పత్రిక విలేకరి దంతూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

## నూతన ఎస్సై రాజేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన

**-కాంగ్రెస్ నాయకులు...**



ప్రజా స్వేచ్ఛనర్సంపేట ఆర్సీ :-
చెన్నారావుపేట నూతన ఎస్సై గా బాధ్యతలు తీసుకున్న రాజేందర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎస్సై కి పూల బొకే అందించి, శాలువా కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అన్నయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్,తప్పెట రమేష్. బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భాస్కర్,మాజీ సర్పంచ్ బద్రు నాయక్. తోటి పావని,రమేష్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అమిరుద్దీన్, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు నరసయ్యగౌడ్,తిరుపతి రెడ్డి, బాలు నాయక్, నరసింహ, ఏరియా నాయక్,రాజశేఖర్, కుమార్,బోడ శీను, కుమారస్వామి,కోరే కుమారస్వామి, కొండే కుమారస్వామి, నరసింహ రాములు,శ్రీనివాస్ రెడ్డి,తోట రాము,చెవ్వ వెంకన్న,కర్ణాకర్. కుమారస్వామి, వీరన్ననాయక్,విజేందర్,వెంకన్న,యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్,మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ పాయజ్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు శోభన్,కుమార్, నాని,శివ, ప్రశాంత్తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రను విజయవంతం చేయాలి..

**-ఉద్యమకారుల ఫోరం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొడగానీ రాజీరు...**



ప్రజా స్వేచ్ఛ నర్సంపేట ఆర్సీ :-
కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 16న నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో నిర్వహించు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగానీ రాజీరు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు హాజకావాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి రూ.25వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేపట్టి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు ఉప్పునూతల లింగమూర్తి, రాజు, ముత్యాలు, లక్ష్మారెడ్డి,సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రంజిత్ రెడ్డి పరామర్శ



ప్రజా స్వేచ్ఛ నర్సంపేట ఆర్సీ :-
నెక్కొండ మండలంలోని సాయి రెడ్డి పల్లి గ్రామానికి చెందిన బండారుపల్లి శ్రీనివాసరావు, చెంచారావు తండ్రి బ్రహ్మయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి బ్రహ్మయ్య భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కెవి సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి,డైరెక్టర్దొడ్డ విజయ్,తాళ్లూరి నరసింహస్వామి,ఎస్టి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లా ఒడియా తిరుమల్,చల్ల పాపిరెడ్డి, సాయి రెడ్డి పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చ నాయక్. రవి,సురేష్,కుమార్, లావుడియా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**-పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్**





ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి, కేసముద్రం:
కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు,వరద ప్రభావంతో దెబ్బతిన్న వడ్డెర కాలనీ బాధిత15 కుటుంబలకు ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, ఈ పంపిణీ కార్యక్రమానికి మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ పాల్గొని బాధితులకు ఒక నెల సరిపడా నిత్యవసర సరుకులు అందజేయడం చేయడం జరిగింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద వల్ల నష్టం వాటిల్లిన కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించాలని తక్షణమే వారికి నష్టపరిహారం చెల్లించాలని అలాగే రైతులకు నష్టం వాటిల్లిన పంటలకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం ఎటువంటి ఆంక్షలు లేకుండా తక్షణమే చెల్లించాలని అన్నారు. అనంతరం గ్రామంలో ఇటీవలే బైక్ పై నుండి పడి మృతి చెందిన కేంచ రాజమణి, కుటుంబాన్ని మరియు కల్పగురి రవి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందిచడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండలం పార్టీ అధ్యక్షులు నజీర్ అహ్మద్, కార్యదర్శి కమటం శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుభాషిని దుర్గేష్, మాజీ జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, బుర్ర కుమార్ స్వామి, వంగాల అశోక్, అర్పణపల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ జానీ, గంధసిరి సోమన్న, మోడం రాజు, ,ఉమ్లా నబిసాబ్, సైదులు,మోడం వెంకన్న,శ్రీకాంత్, రాము,



వేణు, రఫీ, కిషన్, చిన్నరాయుడు, సురేష్, సాంబయ్య, పాలుగోన్నారు.

## బిజినెస్

# మళ్లీ భారత్‌కు ఫోర్డ్?

భారతీయ మార్కెట్‌కు గుడ్‌బై చెప్పిన అగ్రరాజ్యం ఆటో దిగ్గజం ఫోర్డ్.. త్వరలోనే రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికా పర్యటనలో ఉన్న తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్.. ఆ సంస్థ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమ రాష్ట్రంతో మూడు దశాబ్దాలుగా ఉన్న అనుబంధాన్ని కొనసాగించాలని, చెన్నైలోని ప్లాంట్‌ను తిరిగి తెరవాలని స్టాలిన్ కోరారు. ఈ మేరకు తమిళనాడు సీఎం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. దీంతో ఫోర్డ్ పునరాగమనంపై తిరిగి అంచనాలు ఏర్పడుతున్నాయి. కాగా, 2021లో భారతీయ మార్కెట్ నుంచి ఫోర్డ్ వైదొలగిన విషయం తెలిసిందే. భారీ నష్టాలతోనే కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నది. అంతేగాక చెన్నైలోని తమ ప్లాంట్‌నూ జేఎస్‌డబ్ల్యూ గ్రూప్‌నకు అమ్మాలనుకున్నది. అయితే గత ఏడాది డిసెంబర్‌లో ఈ ప్రణాళికల నుంచి వెనక్కి తగ్గింది. ఈ క్రమంలోనే ఈ ఏడాది జనవరిలో కొత్త ప్రణాళికలకు శ్రీకారం కూడా చుట్టింది. అయితే మళ్లీ పెద్దగా కదలికలేవీ లేకపోవడంతో ఫోర్డ్ రాక సందిగ్ధంలో పడింది. కానీ




స్టాలిన్ అభ్యర్థనకు ఫోర్డ్ నుంచి సానుకూల స్పందనే వచ్చినట్టు తెలుస్తున్నది. దీంతో ఫోర్డ్‌పై మళ్లీ ఊహాగానాలు ఊపందుకుంటున్నాయి. ఇదిలావుంటే చెన్నై ప్లాంట్‌లో హైబ్రిడ్, ఎలక్ట్రిక్ వెహికిల్స్ (ఈవీ)ను తయారు చేసేందుకు ఫోర్డ్ ఆసక్తితో ఉన్నట్టు సమాచారం. 1990లో ఫోర్డ్.. భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశించింది. 2019లో మహీంద్రా అండ్ మహీంద్రాతో జట్టు కట్టినా కలిసిరాలేదు. కరోనా పరిస్థితుల నడుమ పూర్తిగా దేశీయ మార్కెట్‌కు దూరమైంది.

## శాంసంగ్‌లో లేఆఫ్స్ కలకలం

### 200 మందిపై టెక్ దిగ్గజం వేటు




శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ భారత్ ఆపరేషన్స్‌కు చెందిన 200 మందికి పైగా ఉద్యోగులను విధుల నుంచి తొలగించనుంది. వ్యాపార వృద్ధి మందగించడం, వ్యయ నియంత్రణ, డిమాండ్ లేమి వంటి కారణాలతో ఉద్యోగులను కుదించాలని కంపెనీ నిర్ణయించిందని సమాచారం. మొబైల్ ఫోన్లు, కన్జూమర్ ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు, సపోర్ట్ ఆపరేషన్స్ వంటి పలు విభాగాల్లో లేఆఫ్స్ ప్రభావం ఉంటుందని చెబుతున్నారు. భారత్‌లో శాంసంగ్ ఎగ్జిక్యూటివ్‌లు దాదాపు 2000 మంది ఉండగా వీరిలో 9 నుంచి 10 శాతం ఉద్యోగులపై తాజా లేఆఫ్స్ ప్రభావం ఉంటుంది. కంపెనీ చెన్నై ఫ్యాక్టరీలో కార్మికులు సమ్మెలో ఉన్న సమయంలో లేఆఫ్స్ వార్తలు ఉద్యోగుల్లో గుబులు రేపుతున్నాయి. సమ్మె కారణంగా టీవీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్ల ఉత్పత్తిపై ప్రభావం చూపుతోంది. సమ్మె మూడో రోజుకు చేరుకోగా ఫ్యాక్టరీ సామర్థ్యంలో 50 శాతం నుంచి 80 శాతం వరకే ఉత్పత్తి జరుగుతోంది. పండగ సీజన్‌లో అటు లేఆఫ్స్, ఇటు కార్మికుల సమ్మె కంపెనీపై ఒత్తిడి పెంచుతోంది. మరోవైపు లేఆఫ్స్‌తో పాటు భారత్‌లో తమ కార్యకలాపాల పునర్వ్యవస్థీకరణపైనా శాంసంగ్ దృష్టిసారించింది. ఇందులో భాగంగా టీవీ, హోం అప్లయన్సెస్ వంటి పలు వ్యాపార విభాగాల విలీనంతో మరికొన్ని ఉద్యోగాలను కుదించే అవకాశం ఉంది. ఇక దివాళీ సీజన్ అనంతరం దీనిపై తుది నిర్ణయం ఉంటుందని చెబుతున్నారు.

# ఎంజీ మోటర్ సరికొత్త ఈవీ

**-సింగిల్ చార్జింగ్‌తో 331 కిలోమీటర్లు..**
**-ధర రూ.9.99 లక్షలు**

ఎంజీ మోటర్.. దేశీయ మార్కెట్లోకి మరో ఈవీని పరిచయం చేసింది. మూడు రకాల్లో లభించనున్న ఈ కారు ప్రారంభ ధర రూ.9.99 లక్షలు. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. 38 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ కలిగిన ఈ కారు సింగిల్ చార్జింగ్‌తో 331 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. 15.6 ఇంచుల టచ్‌స్క్రీన్, 8.8 ఇంచుల డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే, వైర్‌లెస్ ఫోన్ చార్జింగ్, ఆటోమేటిక్ ఏసీ, ఆరు ఎయిర్‌బ్యాగ్, టైర్ ప్రెషర్ మానిటరింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ స్టేబిలిటీ కంట్రోల్ సిస్టమ్ వంటి ఫీచర్స్‌తో



తీర్చిదిద్దింది. 3.3 కిలోవాట్ల ఏసీ చార్జర్ 13.8 గంటల్లో బ్యాటరీ చార్జింగ్ కానుండగా, 7.4 కిలోవాట్ల బ్యాటరీ 6.5 గంటల్లో, 50 కిలోవాట్ల డీసీ ఫాస్ట్ చార్జర్ కేవలం 55 నిమిషాల్లో పూర్తిగా రీచార్జికానున్నది. టాటా నెక్సాన్, మహీంద్రా ఎక్స్‌యూవీ 400, టాటా పంచ్‌లకు పోటీగా ఈ మాడల్‌ను ప్రవేశపెట్టింది

# ముంబై ఇండియన్స్‌తో రోహిత్

## ప్రయాణం ముగిసినట్లే!

ఈ ఏడాది చివరలో ఐపీఎల్ 2025కు సంబంధించిన మెగా వేలం జరగనున్న విషయం తెలిసిందే. మెగా వేలం నేపథ్యంలో అందరి చూపు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపైనే ఉంది. ఇందుకు కారణం ముంబై ఇండియన్స్‌కు ఐదుసార్లు ట్రోఫీలు అందించిన రోహిత్.. ఆ జట్టులోనే కొనగాగుతాడా? లేదా? అని. గత కొంత కాలంగా హిట్‌మ్యాన్ ఐపీఎల్ భవితవ్యంపై చర్చ కొనసాగుతోంది. ముంబైలో ఉండడం రోహిత్‌కు ఇష్టం లేదని, వేరే జట్టుకు వెళ్లిపోతాడు అని నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈనేపథ్యంలో రోహిత్ భవితవ్యంపై తాజాగా టీమిండియా మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఆకాశ్ చోప్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తన యూట్యూబ్ ఛానల్‌లో ఆకాశ్ చోప్రా మాట్లాడుతూ.. ముంబై ఇండియన్స్‌తో రోహిత్ శర్మ ప్రయాణం ముగిసినట్లే అని అభిప్రాయపడ్డాడు. 'రోహిత్ శర్మ ముంబైతో ఉంటాడా? లేదా? అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్న. హిట్‌మ్యాన్ ముంబైతో ఉండడని నేను అనుకుంటున్నా. మూడేళ్లు ఆడగలిగితేనే జట్టులో రిటైన్ చేసుకునే అవకాశం ఉంది. అయితే ఎంఎస్



ధోనీకి ఇది వర్తించదు. ధోనీ చెన్నై కథ వేరు. రోహిత్ స్వయంగా ముంబై నుంచి వెళ్లిపోవచ్చు లేదా ముంబై మేనేజ్మెంటే అతడిని విడిచిపెట్టవచ్చు. ఏదైనా జరగొచ్చు' అని ఆకాశ్ అన్నాడు. 'ఏదేమైనా రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్‌లో కొనసాగుతాడని నేను అస్సలు అనుకోవడం లేదు. నా వద్ద రోహిత్ గురించి పెద్దగా సమాచారం లేదు కానీ.. హిట్‌మ్యాన్‌ను ముంబై వదిలేస్తుందని అనుకుంటున్నా. ఐపీఎల్ 2025 వేలంలో రోహిత్‌ను వేరే జట్లు తీసుకోవచ్చు. అతడికి భారీ ధర ఖాయం. ముంబై ఇండియన్స్‌తో అతడి ప్రయాణం ఇక ముగిసినట్లేనని నేను అనుకుంటున్నా' అని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. ఐపీఎల్ 2024 ముందు రోహిత్‌ను తప్పించి.. హార్దిక్ పాండ్యాకు జట్టు సారథ్య బాధ్యతలు ముంబై అప్పగించిన విషయం తెలిసిందే. అప్పటినుంచి హిట్‌మ్యాన్ నిరాశలో ఉన్నాడట.

# మలేసియాను చిత్తు చేసిన భారత హాకీ

ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత హాకీ టీమ్ జైత్రయాత్ర కొనసాగుతోంది. చైనా వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో హర్మన్‌ప్రీత్ సింగ్ సారథ్యంలోని భారత్ హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసింది. తొలి మ్యాచ్‌లో చైనాను 3-0తో ఓడించిన భారత్.. రెండో మ్యాచ్‌లో జపాన్‌ను 5-1తో చిత్తు చేసింది. బుధవారం జరిగిన మూడో మ్యాచ్‌లో భారత్ 8-1 తేడాతో మలేసియాను మట్టికరిపించింది. భారత్ తరఫున రాజ్‌కుమార్ పాల్(3వ, 25వ, 33వ నిమిషం) మూడు గోల్స్ నమోదు చేయగా ... అరైజీత్ సింగ్ హుందాయ్(6వ, 39వ నిమిషం) రెండు గోల్స్ చేశాడు. జుగ్‌రాజ్ సింగ్(7వ నిమిషం), హర్మన్‌ప్రీత్ సింగ్(22వ నిమిషం), ఉత్తమ్ సింగ్( 40వ నిమిషం)



తలో గోల్స్ కొట్టారు. ఈ మ్యాచ్‌లో మూడు క్వార్టర్స్‌లో గోల్స్ నమోదు చేసి రాజ్ కుమార్ హ్యాట్రిక్ సాధించగా.. తొలి, మూడో క్వార్టర్స్‌లో హుందాయ్ బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపించాడు. పెనాల్టీ కార్నర్ ద్వారా హర్మన్‌ప్రీత్ సింగ్, జుగ్ రాజ్ సింగ్ గోల్స్ నమోదు చేయగా.. ఉత్తమ్ చివరి గోల్‌ను కొట్టాడు. భారత ప్రదర్శన ముందు మలేసియా తేలిపోయింది. మ్యాచ్ ఆసాంతం బంతిని పూర్తిగా తమ ఆధీనంలో ఉంచుకున్న భారత్.. పదే పదే ప్రత్యర్థి గోల్ పోస్ట్‌పై దాడి చేసి ఉక్కిరి బిక్కిరి చేసింది. భారత ఆటగాళ్ల ధాటికి మలేసియా డిఫెండర్స్ వద్ద సమాధానం లేకపోయింది. సెప్టెంబర్ 12న జరిగే తమ తదుపరి మ్యాచ్‌లో భారత్.. దక్షిణ కొరియాతో తలపడనుంది.

## స్పోర్ట్స్

## టీమిండియాకు బంగ్లాదేశ్ యువ పేసర్ వార్నింగ్!



టీమిండియాతో టెస్టు సిరీస్‌లో సత్తా చాటేందుకు బంగ్లాదేశ్ జట్టు సిద్ధంగా ఉందని ఆ జట్టు యువ పేసర్ నహిద్ రాణా చెప్పాడు. భారత్ బలమైన జట్టే కానీ.. మెరుగ్గా ఆడిన టీమ్ గెలుస్తుందన్నాడు. భారత్‌కు వెళ్లాక చూసుకుందాం అని నహిద్ పేర్కొన్నాడు. ఈ ఏడాది మార్చిలో శ్రీలంకపై నహిద్ టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. తొలి మ్యాచ్‌లో బుల్లెట్ బంతులతో ఆకట్టుకున్నాడు. 150 కిమీ వేగంతో బంతులు సంధించాడు. తాజాగా పాకిస్థాన్‌తో సిరీస్‌లో మరింత విజృంభించాడు. 21 ఏళ్ల స్పీడ్ సంచలనం రావల్పిండిలో జరిగిన చివరి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 44 పరుగులిచ్చి నాలుగు వికెట్లు పడగొట్టాడు. టీమిండియాతో టెస్టు సిరీస్ నేపథ్యంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు 'ఎక్స్'లో షేర్ చేసిన వీడియోలో నహిద్ రాణా మాట్లాడాడు. టెస్ట్ సిరీస్‌లో భారత బ్యాటర్లకు తన బౌలింగ్‌లో తిప్పలు తప్పవని అంటున్నాడు. 'భారత్‌తో సిరీస్‌కు మా జట్టు బాగా సన్నద్ధమవుతోంది. ఇప్పటికే ప్రాక్టీస్ మొదలుపెట్టాం. నెట్స్‌లో ఎక్కువ కష్టపడితే మ్యాచ్‌ల్లో రాణించొచ్చని అర్థమైంది. భారత్ బలమైన జట్టే కానీ మెరుగ్గా ఆడిన టీమ్ గెలుస్తుంది. భారత్‌కు వెళ్లాక చూసుకుందాం' అని నహిద్ పేర్కొన్నాడు. రాణా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పాకిస్థాన్‌ను 2-0తో చిత్తు చేయడంలో నహిద్ రాణా కీలకపాత్ర పోషించాడు. 150 కిమీ వేగంతో స్థిరంగా బంతులు వేస్తూ.. బాబర్ అజామ్, మొహ్మద్ రిజ్వాన్, షాన్ మసూద్ లాంటి స్టార్ బ్యాటర్లను కూడా ఇబ్బందిపెట్టాడు. భారత్‌లో కూడా శ్రీలంక, పాకిస్థాన్‌పై ప్రదర్శననే పునరావృతం చేయాలని చూస్తున్నాడు. కొత్త బౌలర్‌కు దాసోహమవడం భారత బ్యాటర్లకు అలవాటే. ఇటీవల శ్రీలంక పర్యటనలో కూడా ఇదే జరిగింది. మరి నహిద్‌ను ఎలా ఎదుర్కొంటారో చూడాలి. సెప్టెంబరు 19 నుంచి భారత్, బంగ్లాదేశ్ జట్ల మధ్య రెండు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492